సూర్య
మేటి దినపత్రిక
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
మంగళవారం 29 ఏప్రిల్ 2025 పేజీలు 11





## భూ సమస్యల పరిష్కారానికే

# భూ భారతి చట్టం

★ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ★ కందుకూరులో భూ భారతిపై అవగాహన సదస్సు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 26): ధీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు.

సోమవారం కందుకూరు మండల కేంద్రంలోని టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డు తూ.... ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల నిర్వహిణ పూర్తి స్థాయిలో

మిగతా 2లో

ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలులోకి వచ్చిందని టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో ధరణీ పోర్టల్ ద్వారా భూముల వివరాలు అస్థవ్యస్థంగా తయారు అయ్యాయని, దాని కోసం సీఎం రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టంతో సులభతరంగా, పారదర్శకంగా భూ సంబంధిత సేవలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, అధికారులు నాయబ్ తహసీల్దార్ శేఖర్, ఎంపీవో గీత, ఏవో లావణ్య, మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి అధికారులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చల్లా నర్సింహారెడ్డి

ప్రమాద భరితంగా మారిన

## ఆకుతోటపల్లి చౌరస్తా

- పట్టించుకోని అధికారులు
- సూచిక బోర్డులు లేక తరచు ప్రమాదాలు
- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) మండలంలోని నాలుగు దారుల కూడలి అయిన ఆకుతోటపల్లి చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారిన పట్టించుకునే నాథుడు లేడని వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. చౌరస్తాలో సూచిక బోర్డులు లేక ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయని వారు వాపోయారు. ఆమనగల్లు మాడుగుల ప్రధాన రహదారిపై ఉన్న ఆకుతోటపల్లి చౌరస్తాలో ప్రధాన రహదారి ఇరువైపులా ఆకుతోటపల్లి, ఆవురుపల్లి, సింగంపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్లు ఉండడంతో చౌరస్తా లో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వరుస ప్రమాదాలు జరుగుతున్నట్లు వారు వివరించారు. రోడ్డుపై సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుతో ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని వారు కోరుతున్నారు.

# నెలల తరువాత ముసలి నక్క బయటకు వచ్చింది


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- మతిస్థిమితం కోల్పోయి స్క్రిప్ట్ చదివిన కేసిఆర్
- గులాందారులంతా ఒక దగ్గర పోగయ్యారు
- అంజయ్యలా జీహుజూర్ అనడం లేదు
- దోచుకుని దాచుకున్న వారే బీఆర్ఎస్ వెంట
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండి పాటు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) : తెలంగాణ ప్రజలకు మరోసారి మాయ మాటలు చెప్పడానికి 15 నెలలతరు వాత ముసలి నక్క బయ టకు వచ్చిం దని, ఇంతకాలం కుంబ కర్ణు డిలా నిద్రపోయిన కేసిఆర్ రెండు పెగ్గు లేసి ఎల్కాతుర్తి సభకు వచ్చాడని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు.

సోమవారం పట్ట ణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గులాభీ నాయకుని గులాందారులంతా ఒక్క చోటకి చేరి జరుపుకున్న సభ కు ముఖ్య అతిధిగా రాష్ట్రాన్ని సర్వ నాశ నం చేసిన సన్నాసి హాజరయ్యాడని ఎద్దేవా చేశారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
29 ఏప్రిల్ 2025

# భూ భారతితో క్షేత్రస్థాయిలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి - ప్రజావాణిలో వందల సంఖ్యలో భూ వివాద దరఖాస్తులు**

**- భూ భారతి అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) : సామాన్య రైతులకు అర్థమయ్యేలా భూ భారతి పోర్టల్ ఉందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రాంత ప్రజలకు భూ భారతిపై అవగాహన కార్యక్రమం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ తారా కన్వెన్షన్ హాల్‌సోమవారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. సామాన్య రైతులకు అర్థమయ్యేలా భూ భారతి పోర్టల్ ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి తీసుకొచ్చి భూ దందాలకు తెరలేపారని విమర్శించారు. దీంతో సమస్యలు మొదలయ్యాయన్నారు. రాష్ట్రంలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టి.. కోట్ల రూపాయాలను దండుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయంలో లాక్కున్న ప్రభుత్వ భూములను భూ భారతితో వెలికితీసి పేదలకు పంచుతామన్నారు. నిరుపేదలు 60 గజాల స్థలం ఇవ్వలేదుకానీ... వేలాది ఎకరాలను భూ కబ్జాదారులకు కట్టబెట్టారని అన్నారు. ధరణి వచ్చిక భూ సమస్యలతో.. సంబంధిత అధికారులు చుట్టు తిరిగి.. తిరిగి... ప్రజలు అలసిపోయారని అన్నారు. ఇప్పుడు మీకు అలాంటి సమస్య ఏమీ ఉండదన్నారు.

ప్రజావాణిలో ధరఖాస్తుల వెల్లువ : కలెక్టర్

భూ భారతితో భూ సమస్యలన్నీ స్వస్తి పలికినట్లేనని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. తహసీల్దార్?, ఆర్డీవో స్థాయిలోనే మీ భూ సమస్యలను పరిష్కరించవొచ్చునన్నారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కలెక్టర్ పనిచేశాను. రంగారెడ్డి జిల్లాలో ఉన్నన్ని భూ సమస్యలు ఏ జిల్లాలలో లేవన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రతివారం వందల సంఖ్యల్లో దరఖాస్తులు వస్తున్నాయన్నారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తాం: నెదర్లాండ్? మాజీ మంత్రి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "భూ భారతి" అవగాహన కార్యక్రమంలో అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపు తున్నానని తెలిపారు. మా దేశం (నెదర్లాండ్)లో అక్కడి ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం కల్పిస్తుందని తెలిపారు. మా దేశం నుంచే దాదాపు 80శాతం వ్యవసాయరంగ ఉత్ప త్తులను ఎగుమతి చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరచారి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో యూ శ్రీవాణి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరువాత ముసలి నక్క బయటకు వచ్చింది

**మొదటిపేజీ తరువాయి...** అక్కడికి వచ్చిన వారంతా జల్సా చేయడానికే వచ్చారని, మద్యం మత్తులో కేసిఆర్ సభ కొనసాగిందన్నారు. కేసిఆర్ కుటుంబంలో ఒకరు డ్రగ్ రాజు అయితే మరొకరు లిక్కర్ రాణి అని, ఇంకొకరు అగ్గిపెట్టె రాయుడు, ఇక కేసిఆర్ మందుబాబు అని విమర్శించారు. కేసిఆర్ అలీబాబా వంటి వాడని అతని వెనక ఉన్న 40 మంది ఎమ్మెల్యేలు దొంగలతో సమానమన్నారు. తెలంగాణ సమాజం నియంతృత్వంపై బుద్ది చెప్పినా నిన్న సభలో సిగ్గులేకుండా అదే దోరణి ప్రదరిశంచాడన్నారు. అంతమంది సభకు హాజరైనా ఏ ఒక్కరినీ మాట్లాడకుండా తానే రాజులా ప్రవర్తించాడన్నారు. ఇది ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడే సభ కాదని, కేవలం కల్వకుంట్ల కుటుంబానికి ఉపయోగపడే సభ అని అన్నారు. అదికారం లాక్కునే ఎత్తుగడలో బాగమే కేసిఆర్ సభని, ఇది పూర్తిగా మద్యం మత్తులో జరిగిన సభగా ఆయన తెలిపారు. పదేళ్లు సమయమిచ్చినా సామాజిక తెలంగాణ సాదించ లేక రాష్ట్రాన్ని దోచుకుతిన్నారన్నారు. ఎన్నికలకు ముందు దళితబందు, మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ బృతి ఇలా నోటికొచ్చినట్లు మాట్లాడిన వారు వారి హయాంలో ఏం చేశారని ప్రశ్నించారు.

కాలగర్బంలో కాళేశ్వరం .. మేడిపండులా మేడిగడ్డ

దక్షిణ తెలంగాణ పై వివక్షత చూపి నిర్లక్ష్యం చేయడమే కాకుండా రాష్ట్ర సంపదను దారి మల్లించి నిర్మించిన కాళేశ్వరం కాలగర్బంలో కలసిపోయిందని, ఇక మేడిగడ్డ మేడిపండులా మారిపోయిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాయకులు కలెక్షన్ కింగులుగా మారి దోచుకున్నారని, వారంతా రాజకీయ రంగప్రవేశం చేసే సమయంలొ సమర్పించిన ఆస్థుల అఫిడవిట్‌ను ప్రస్తుతం వారి ఆస్థుల విలువ చూస్తే తెలిసిపోతుందన్నారు. రైతులకు శాపంగా దరణి చట్టాన్ని తెచ్చి హింసించారన్నారు. ఎన్నికల హామీల్లో ముందుగా చెప్పినట్టు దరణిని బంగాళాఖాతంలో కలిపివేసి దాని స్థానంలో భూభారతి చట్టాన్ని తెచ్చామమన్నారు. రైతలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. గ్రామాలలో పనులు చేసిన మాజీ సర్పంచులకు, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి బీఆర్ఎస్ తెచ్చిందన్నారు. దోచుకుని దాచుకున్న వారే బీఆర్ఎస్ వెంట ఉన్నారన్నారు. పచ్చి తాగుబోతును పట్టుకుని కొందరు గులాంగిరీ చేసే దొంగలు కేసీఆర్‌ను తెలంగాణ జాతిపిత అనడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ జాతిపిత ప్రోఫేసర్ జయశంకర్ సార్ అని అన్నారు. అధికారంలోనికి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసి , ఉద్యమం నుండి వచ్చిన కేసిఆర్ నిరసనలకు అవకాశం ఇవ్వకుండా ధర్నా చౌక్‌ను ఎత్తివేశాడని గుర్తు చేశారు. రెండు, మూడు పెగ్గులేసి సభకొచ్చిన కేసిఆర్ వయసుతో పాటు మతి బ్రమించిందన్నారు. ఇందులో బాగంగానే ఎన్నడూ లేని విదంగా ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదివాడని, ఇదేంటని అల్లరి చేసిన వారిపై అసహనం వ్యక్తం చేశాడన్నారు. కేసిఆర్ పెట్టిన సభ పూర్తిగా అభాసుపాలయ్యిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ప్రజలకు ఏం కావాలో ప్రభుత్వం తెలుసుకుని వారికి అందిస్తుందన్నారు. గతంలో కేసిఆర్ వద్ద మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లా జీహుజూర్ అనే పరిస్థితి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అవసమైన పని దైర్యంగా అడిగి చేయించుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులదన్నారు. ఈ సమవేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, గుండ్రాతి బాల్‌రాజ్ గౌడ్, చంద్రశేఖర్, ఇబ్రాహిం, రఘు నాయక్, శ్రీను నాయక్, అగ్గనూరి భస్వం, జాంగారి రవి, గంగనమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడే వాల్ పోస్టర్ రిలీజ్ – జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ కవిత

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 28): మహేశ్వరం నియోజకవర్గం లోని బాలపూర్ మండలం మీర్ పేట్ సిఐటియు భవన కార్మికుల ఆఫీస్ దగ్గర మేడే వాల్ పోస్టర్ రిలీజ్. బాలాపూర్ మండల సిఐటియు సంఘం మండల కన్వీనర్ దాసరి బాబు ఆధ్వర్యంలో మీర్ పేట్ సిఐటియు భవన కార్మికుల ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి కార్మికులందరూ మే డే వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ కవిత హాజరై ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మే డే దేశవ్యాప్తంగా సమ్మె గాని జయప్రదం చేయాలని మీర్ పేట్, బడంగ్ పేట్ కమిటీ సమావేశంల్లో హాజరైన అతిథులు ప్రసంగించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం గానీ అధికారులు గానీ తీర్చే వరకు సిఐటియు కమిటీ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వి. శేఖర్ యాదవ్, యాదయ్య, చారి, సత్యం, మల్లికార్జున్, వెంకయ్య, ఆంజనేయులు, సోమ్లా నాయక్, చిన్నబాబు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు భూ భారతి మేలుచేస్తుంది : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై శంషాబాద్ మండలం రామంజపూర్ ఎంఎంఆర్ గార్డెన్ లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఆర్డీవో రాంరెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి శ్వేత పీఏసీఎస్ చైర్మన్లు దవనాకర్ గౌడ్, సబ్యులు ప్రభుసాగర్, మార్కెట్ కమిటీ సబ్యులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో నూతన భూ భారతి చట్టంపై రైతులకు పూర్తి స్థాయిలో వివరించి అవగాహన కల్పించారు. ప్రతీ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారిని నియమించనున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వ హించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం పనిచేస్తుందన్నారు. సాదా బైనామాతో పాటు కాస్తు కాలం లాంటి అవకాశాలు పొందుపర్చడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో రైతులకు సరియైన న్యాయం జరిగేలా వుండాలని భూ భారతి చట్టం తెచ్చారన్నారు. ఈ చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన చెప్పారు. శంషాబాద్ మండలంలో బహాదుర్ గూడ, ఘాన్సీమియా గూడ, కొతాల్గుడ తదితర గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారం కావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ చట్టం అందరికీ మేలు చేసే విధంగా వుందన్నారు. రైతులకు భూ భారతి మేలుచేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

**మొదటిపేజీ తరువాయి...** డిజిటల్ విధానంలోకి మారనున్నాయని, భూ హక్కుల పరరక్షణ కు ప్రభుత్వం విశేశంగా కృషి చేస్తుందని అన్నారు. 1989 ఆర్ఓఆర్ చట్టంతో పోలిస్తే భూ భారతి చట్టం మరింత ఆధునికంగా సమగ్రంగా రూపు దిద్దుకున్నదని ఆయన వివరించారు. ఆధార్ తరహాలో భూధార్ ప్రతి భూమికి గుర్తింపు నంబర్‌గా భూధార్ అందించనున్నట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా భూమి కొలతలు సరిహద్దులు, హక్కుల వివరాలన్ని డిజిటల్ పద్దతిలో నమోదు కానున్నాయని పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం భూములు రిజిష్ట్రేషన్‌కు ముందే సర్వే తప్పనిసరని, మ్యాప్‌తో కలిసి మాత్రమే లావాదేవీలు జరుగుతాయని అన్నారు. ఇప్పటి వరకు ఫెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల వారసత్వ భూముల మ్యూటేషన్లు ఈచట్టం ద్వారా వేగంగా పూర్తి అవుతాయని తెలిపారు. ఈ చట్టం కింద భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో రైతులకు న్యాయసాధనకు దోహద పడుతుందన్నారు. భవిష్యత్‌లో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ శాస్త్రీయంగా జరుగుతుందని వివరించారు. వచ్చే నెల నుండి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు అధికారులకు సహకరించి భూ సమస్యలకు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

## మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 28): మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం... బాలాపూర్ చౌరస్తా దగ్గర గల ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలని కమాన్ దగ్గర మరణించి ఉన్నాడని, స్థానికులు సమాచారంతో పోలీసులు అక్కడ చేరుకున్నారు. అతని గురించి చుట్టుపక్కల ఎంక్వయిరీ చేయగా అతని ఐడెంటిటీ తెలియడం లేదు ఎలాంటి గుర్తింపు సంబంధించిన ఆధారాలు లభించలేదని ఆ వ్యక్తి వయస్సు 60 పైబడి ఉంటుం దన్నారు. ఆ వ్యక్తి ధరించిన తెలుపు బ్లూ గీతలు కలిగిన షెట్ పాక్షికంగా గడ్డం తల వెంట్రుకలు తెల్లాపడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం శవం ఉస్మానియా మార్చరీ లో భద్రపరచబడి ఉన్నది. పై ఫోటోలో ఉన్నది ఎవరికైనా తెలిస్తే మీర్ పేట్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా సీఐ నాగరాజు కోరారు.

# భూభారతి చట్టంపై రైతులకు అవగాహన

**చట్టంలో బాధితులకు అండగా న్యాయ సలహా వ్యవస్థ**
**భవిష్యత్తులో భూ సమస్యలు గొడవలు ఉండకుండా పకడ్బందీ చర్యలు**
**గ్రామ పాలనాధికారి సర్వేయర్ల నియామకం**
**జూన్ 2 నుండి గ్రామాలలో సభల తో భూ సమస్యల పరిష్కారం**
**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**


సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28 ):**
భూభారతి చట్టం - 2025 ద్వారా రైతు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కోట్పల్లి మండలంలోని బుగ్గపూర్ డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 పై అవగాహన సదస్సుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతు సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పీలు, వ్యవస్థ చాలా కీలకమైందని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే ఆపిల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఓ స్థాయిలో అప్పిలు చేసుకోవచ్చని వెల్లడించారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, భూభారతిలో రీ సర్వే కొనుగోలు, పాలు, పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్, పట్టా మార్పిడికి తప్పనిసరిగా జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూ భారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పాలన పరిపాలన విఆర్వో, వీఆర్ ఏ వ్యవస్థ ఉండేదని వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందన్నారు. గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. అనంతరం శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. సాదా బై నామాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని వార్డు బీలో ఉన్న భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ మహేందర్ రెడ్డిల చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, నాయకులు ధారాసింగ్, లక్ష్మారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఎం ఎ వహీద్ మియా, ఎంపిటిసి నరసింహారెడ్డి, దాకా మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు నక్కల విజయలక్ష్మి, జ్ఞానేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య, మత్స్య శాఖ అధ్యక్షులు బందయ్య, తదితరులు ఉన్నారు.


హాజరైన రైతులు తదితరులు

# మహారాష్ట్రలో మన తెలుగోడికి అరుదైన గౌరవం

**మహారాష్ట్ర రత్న అవార్డుతో సత్కారం**
**ఎఫ్ఎస్ గిరిని అభినందిస్తున్న తాండూర్ వాసులు**



**యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 28)**
యాలాల మండలానికి చెందిన మన ప్రాంత వాసికి మహారాష్ట్ర రత్న అవార్డు అందజేశారు. యాలాల మండలం పగిడిపల్లికి చెందిన ఎఫ్ఎస్ గిరి. చాలా ఏళ్ల క్రితం చిన్నతనంలోనే ఎఫ్ఎస్ గిరి మహారాష్ట్ర ప్రాంతానికి వలస వెళ్లారు. ఎంతో కష్టపడి అక్కడే స్థిరపడి వృద్ధిలోకి వచ్చారు. కొన్నేళ్ల నుంచి మహారాష్ట్ర పూణే ప్రాంతంలో కాలేజీ విద్యాసంస్థలు నడిపడిపిస్తున్నారు. దాదాపు 5 కాలేజీలు నడిపిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తు చేశారు. ఏఎంఈ, బీఎస్సీ, అవిషన్ ఇన్సుట్యూట్ ద్వారా ఇందిర ఇన్సుట్యూట్ ఆఫ్ ఏయిర్ క్రాఫ్ట్ ఇంజనీరింగ్ కాలేజీ వ్యవస్థాపకులు ఉన్నారు. ఎఫ్ఎస్ గిరి అందిస్తున్న సామాజిక సేవ, విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషికి అక్కడి శాలిని ఫౌండేషన్ అండ్ సెలబ్రిటీ ఇండియా న్యూస్ ప్రతినిధులు ఎఫ్ఎస్ గిరికి మహారాష్ట్ర రత్న అవార్డుతో సత్కరించారు. ఈ విషయం తెలుసుకున్న యాలాల మండలంలోని సోంతూరు ఎఫ్ఎస్ గిరిని అభినందిస్తున్నారు. ఎఫ్ఎస్ గిరి జుంటుపల్లిలోని రామస్వామి భక్తుడు కూడా. ఆయన ఆశీర్వాదంతోనే యాలాల నుంచి మహారాష్ట్రకు వలస వెళ్లి ఉన్నత వ్యక్తిగా ఎదిగారని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు.



# నకిలీ పత్రాలతో నివాసముంటున్న బంగ్లాదేశీయుడు అరెస్టు

**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 28) :**


పోలీసుల అదుపులో బంగ్లాదేశీయుడు షేక్ రషేల్.

నకిలీ పత్రాలను సృష్టించి నివాసముంటున్న బంగ్లాదేశ్ కు చెందిన ఓ వ్యక్తి పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, పోచారం మున్సిపాలిటీ, చౌదరిగూడ, వెంకట సాయి ప్రేమ్ నగర్ కాలనిలోని ప్లాట్ నెంబర్-36లో షేక్ రషెల్ అలియాస్ ఎండీ రషెల్(31) నివాసం ఉంటున్నాడు. పక్కా సమాచారం తో ఎస్ఐ శివకృష్ణ సిబ్బందితో వెళ్లి రషెల్ ను అదుపులోకి తీసుకొని విచారించారు. భారతీయ ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ కార్డులను నకిలీ పత్రాలు సృష్టించి, వెస్ట్ బెంగాల్ నుంచి చౌదరిగూడకు వచ్చి నివాసం ఉంటూ స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేసున్నట్లు తెలిపారు. ఇంట్లో సోదచేయగా బంగ్లాదేశ్ కు చెందిన ఓటర్ కార్డు లభించింది. రషెల్ ను అదుపులోకి తీసుకోని అతని వద్ద రెండు ఫోన్లు, ఓటర్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఉమెన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ నారాయణ రెడ్డి....



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):**
వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సోమవారం వికారాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో ఎస్పీ నారాయణ రెడ్డి స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రత, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అనంతరం స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి, నిర్వహణలో మెరుగుదల కోసం అవసరమైన సూచనలు అందించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను గమనించి, వేగవంతమైన పరిష్కారం అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ...., మహిళల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఉమెన్ పోలీస్ స్టేషన్ ను సమర్ధవంతంగా నిర్వహించాలని, ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి బాధితులకు న్యాయం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ స్టేషన్ సిబ్బందితో సమావేశమై, డ్యూటీ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజలతో స్నేహం గా వ్యవహరించి, మహిళల సంబంధిత సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో విచారించి, నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివ చంద్ర, ఉమెన్ ఎస్సై రాణి,స్రవంతి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**– గాంధీజీ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, రమణారెడ్డి, శ్రీను, దళపతి గౌడ్, మానయ్య, కృష్ణ నాయక్, ఫరీద్, మహేష్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, పులి కంటి మైసయ్య, బొబ్బిలి, నరసింహ, వెంకటయ్య, వెంకటస్వామి, శ్రీశైలం, మహేష్, తిరుపతి, కృష్ణ, నరసింహ, చిన్నయ్య, తానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28 )ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తాలు తీసే యంత్రం ను పరిశీలించారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

అంతకుముందు ఆమనగల్లు మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో నిర్వహించిన జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పారు. గాంధీజీ, అంబేద్కర్ ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమాలలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ చైర్మన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మంగ్లీ రాములు,




# బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలు..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః మణికొండ మున్సిపల్‌లోని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కి ఎన్నికలు జరుగగా గ్రేటర్ అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల అధికారిగా, సుమనళిని ఉప ఎన్నికల అధికారినిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా 18 మంది అసోసియేషన్ సభ్యులు ఉండగా 15మంది హజరై అధ్యక్షునిగా రామ్‌మోహన్‌రావు, ఉపాధ్యక్షునిగా నరహరిశాస్త్రి, ముఖ్యకార్యదర్శిగా శ్రీనివాస్‌రావు, ఉప కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా హరిహరనాథ్‌రెడ్డి, కొదండ రామిరెడ్డి, శ్రీనివాస్‌రావులు కమిటి సభ్యులుగా ధరఖాస్తు పెట్టుకున్న ధరిమిలా ఏ ఒక్క పదవికి పోటీగా ధరఖాస్తులు రానందున ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఎన్నికైన కమిటి ఏక మొత్తంగా స్థానిక మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్‌ను చీఫ్ పాట్రన్‌గా, ముఖ్య సలహాదారునిగా అందెలక్ష్మణ్‌రావులను నియమించారు. అధ్యక్షునిగా ఎన్నికైన రామ్మోహన్‌రావు గతంలో నేపాల్‌లో క్రీడా పోటీల్లో 6 బంగారు పతకాలను సాధించిగా ముందు రోజు జరిగిన స్టేట్ మీట్ నందు మాస్టర్ ఫోర్ విభాగం నందు పాల్గొని బెంచ్ ప్రెస్ రెండవది డెడ్ లిఫ్ట్ బంగారు పతకాలను సాధించినందుకు అంద రు అభినందనలు తెలిపారు.



# కష్టించి పనిచేసే కార్యకర్తకు నాయకుడిగా ఎదిగే అవకాశం బిజెపిలోనే

**– బిజెపి మండల సంఘటన సంరచన ప్రబారి తోకల శ్రీనివాస్‌రెడ్డి**



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): పార్టీ బలోపేతానికి కష్టించి పనిచేసే కార్యకర్తలకు నాయకులుగా ఎదిగే అవకాశం కేవలం బిజెపిలోనే ఉంటుందని బిజెపి మండల సంఘటన సంరచన ప్రబారి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యకర్తలంతా అంకితభావంతో పనిచేసి కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులందరికి అందేలా చూడాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ నందిగామ మండల సంఘటన సంరచన సమావేశం సోమవారం మండల సంఘటన సంరచన ప్రబారిగా తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారిల ఆధ్వర్యంలో మండల సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన తోకల శ్రీనివాస్‌రెడ్డి, నెల్లి క్షవర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ మండలంలో పార్టీ పూర్తి స్థాయి నిర్మాణం కొరకు పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని మిగతా పార్టీల కంటే బీజేపీ లో కార్యకర్త నుండి నాయకుడిగా ఎదిగే అవకాశం కేవలం భారతీయ జనతా పార్టీలో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సమీక్షా సమావేశానికి హాజరైన బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్త చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు చెన్నయ్య, సి అశోక్, కృష్ణమోహన్ గుప్తా, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, ఎంకిరల నర్సింహులు, అగ్గి ప్రవీణ్, బి వెంకటేష్, మల్లేష్ యాదవ్, నక్కల అశోక్, డాక్టర్ సాగర్, జంగయ్య, శ్రీధర్, భానుప్రసాద్, శ్యామల మల్లేష్, విక్రాంత్, వజ్రం, సాయి, వేణు, లక్ష్మయ్య, సురేష్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడికి ఘన నివాళులు

**★సహచర ఉద్యమకారులతో కలిసి నివాళులర్పించిన ఉద్యమనేత, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉధ్యమకారుడు కాటంగౌడ్ అనారోగ్యంబారినపడి ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు సోమవారం మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ మలిదశ ఉధ్యమనేత, టిపిసిసి అధికార ప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, మసున విష్ణనేత, వివిధ గ్రామాల మలిదశ ఉధ్యమకారులతో కలిసి కాటంగౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కాటంగౌడ్ కుటుంబీకులను ఓదార్చి అధైర్యపడవద్దు అండగా తామున్నామని భరోసానిచ్చారు. నివాళులర్పించినవారిలో బాలాజీసింగ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, మసున విష్ణునేత, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ మండల కన్వీనర్ సామల నిరంజన్‌గౌడ్, నాయకులు ఎర్కలి శివగౌడ్ తదితరులు ఉన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): వేసవి కాలంలో యువత కోసం ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంటుల నిర్వహణ కొనసాగుతుంది. ఇందులో బాగంగానే పట్టణం లోని న్యూ బాగ్యనగర్ కాలనీ, ఆనంద్ కాలనీ, ప్రశాంత్ కాలనీ, ఈశ్వర్ కాలనీ, శిల్పారామం కాలనీల్లో ఉన్న యువత కోసం ఆవుల శ్రీశైలం సహకారంతో కాలనీ వాసుల ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ క్రీడా పోటీలను షాద్‌నగర్ న్యాయవాద బార్ అసోషియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, స్థానిక మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజుతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, మంచి శరీర దారుఢ్యం సొంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంతయ్య, శ్రీనివాస్, కుమ్మరి శ్రీశైలం, వెంకటరమణ, మహేందర్, శేఖర్, శ్రీనివాస్, నర్సింలు గౌడ్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పహాల్గామ్‌లో అమరులైన వారికి కొవ్వొత్తులతో ర్యాలీ




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 28): జమ్ము కాశ్మీర్ పహాల్గామ్ లో ఉగ్రవాదులు హిందువులపై అమానుషంగా దాడి చేసి చంపిన అమరులైన వారికి ఆర్యవైశ్య సంఘం నేతృతంలో కొవ్వొత్తుల ర్యాలీ తో నిరసన తెలియజేశారు. బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు మీర్ పేట్, బడంగ్ పేట్, జల్ పల్లి నాదర్గుల్ సంఘ కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్య బంధుమిత్రులతో జమ్ము కాశ్మీర్లో పహాల్గంలో ఉగ్రవాదులు అమానుషంగా దాడి చేసి చంపినందుకు అమరులైన భారతీయులకు సంతాపం తెలియజేస్తూ ఆర్మీ జవాన్లకు మద్దతు తెలియజేస్తున్నట్లు కొవ్వొత్తులతో ర్యాలీ ప్రదర్శన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బంధుమిత్రులు మహిళలు పలువురు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
## పెద్దేముల్ పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్



**పెద్దేముల్ , మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 28):**
ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు.సోమవారం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలసి ఆయన ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని ఆయన తెలిపారు.ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల వివరాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏవైనా మందుల లోటు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవసరమైన మందులను సరఫరా చేయిస్తానని తెలిపారు.అనంతరం పెద్దేముల్ బి సి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, డాక్టర్ శ్వేత,ఎంపిడిఓ ల తో పాటు ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.




# శామీర్పేట్ పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడులు

**ఎస్ఐ పరశురాం లంచం తీసుకుంటూ అనిషాకు పట్టుబడి అరెస్టు**
**చీటింగ్ కేసు విషయంలో బాధితుల ఫిర్యాదు ఆధారంగా చర్య**



**శామీర్పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 28):**
శామీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో లంచం కేసులో ఏసీబీ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించి, ఎస్ఐ పరశురాం నాయక్‌ను రెడ్ హ్యాండెడ్‌గా అరెస్టు చేశారు. ఈ వివరాలను ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 20వ తేదీన ఓ చీటింగ్ కేసులో, ఫిర్యాదు దారుడు మరియు అతని కార్యకర్తను కేసు నుంచి తప్పించేందుకు ఎస్ఐ పరశురాం నాయక్ రూ.2 లక్షలు లంచంగా డిమాండ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఫిర్యాదు దారుడు 21వ తేదీన పరశురాం కారులో రూ.2 లక్షలు అందజేసినట్టు సమాచారం. అనంతరం ఎస్ఐ, అదనంగా రూ.25 వేలు డిమాండ్ చేయగా, ఫిర్యాదు దారుడు రూ.22 వేలు ఇవ్వడానికి అంగీకరించాడు. సోమవారం, ఎస్ఐ సూచన మేరకు బాధితుడు రూ.22 వేల నగదును పోలీస్ స్టేషన్‌లోని చెత్త బుట్టలో ఉంచగా, సిద్ధంగా ఉన్న ఏసీబీ సెంట్రల్ జోన్, సిటీ రేంజ్ యూనిట్:2 అధికారులు ఎస్ఐ పరశురాం ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి, ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన సందర్భంలో 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, లేదా వాట్సాప్ నంబర్ 9440446106 కు సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు ప్రజలకు సూచించారు.

# మేడ్చల్ ప్రజావాణిలో 68 ఫిర్యాదులు స్వీకరణ

**- సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టండి: డిఆర్ఓ హరిప్రియ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,28):**



ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులకీ సూచన చేస్తున్న డిఆర్వో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 68 ఫిర్యాదులు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) హరిప్రియ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం ప్రతి అధికారిగా మన బాధ్యత. అందుకు అనుగుణంగా ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలు చేపట్టి, ఆ చర్యల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలి" అని స్పష్టం చేశారు.ప్రజాభవన్ నుండి వచ్చే దరఖాస్తుల విషయంలోనూ ఇదే తత్వాన్ని పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల వినతులు విన్న అధికారులు సమస్యలను వడపోసి, ఆలోచిత నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణి లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న డిఆర్వో హరిప్రియ

# బంగారు మైసమ్మ తల్లి భూముల జోలికి రావొద్దు....

## నారాయణపూర్ గ్రామస్తులు

**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్28):**
బంగారు మైసమ్మతల్లి ఉన్న ప్రభుత్వ భూమి జోలికి వస్తే ఊరుకోమని నారాయణపూర్ గ్రామస్తులు హెచ్చరించారు.వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో సర్వే నంబర్ 139లో చాలా వరకు ప్రభుత్వ భూమి ఉంది.ఆ సర్వే నంబర్ లోనే ప్రసిద్ధి గాంచిన మైసమ్మ తల్లి ఆలయం ఉంది.వికారాబాద్ పట్టణానికి చెందిన ఎక్స్ సర్వీస్ మ్యాన్ కు ప్రభుత్వం 139లో 3 ఎకరాల 13 గుంటలు కేటాయించారు.అతను మైసమ్మ తల్లి ఆలయం ఉన్న ప్రధాన రోడ్డు కు భూమి కావాలని అడుగుతుండటంతో సోమవారం వికారాబాద్ సర్వేయర్ సర్వే చేసేందుకు రావడంతో నారాయణ పూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా ప్రసిద్ధి చెందిన శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం పక్కన భూమి అడగటం సరైన పద్ధతి కాదన్నారు.గ్రామంలో చాలా ప్రభుత్వ భూమి ఉందని,ఆలయం దగ్గర కాకుండా ఆయనకు ఎక్కడైనా స్థలం చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆలయం దిన దిన అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఆలయం వద్ద భూమి ఎలా ఇస్తారని మండిపడ్డారు.10 ఏళ్లుగా ఈ వ్యవహారం సాగుతున్న దానిని గ్రామస్తులం అడ్డుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి నిరసన తెలియజేశారు. అనంతరం సర్వే చేయకుండానే సర్వేయర్ వెనుదిరిగి వెళ్లిపోయారు.



# పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు

**కొడంగల్ లో పర్యటించిన విబిఆర్ఐ జాయింట్ డైరెక్టర్ సునీత**



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):**
కొడంగల్ లో పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ఏర్పాటుకు పరిశీలిస్తున్నట్లు వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ జాయింట్ డైరెక్టర్ జి.సునీత తెలిపారు. ఇటీవల రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురు నాథ్ రెడ్డి కొడంగల్ లో పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ఏర్పాటు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సూచన మేరకు సోమవారం కొడంగల్ లో ఆమె పర్యటించారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ లో పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ఏర్పాటుకు భవనం అందుబాటులో ఉందని, చిన్న మార్పులు, చేర్పులు చేయాల్సి ఉందన్నారు. అనంతరం పరిగి, పూడూర్, కొడంగల్ మండలాలల్లో కొనసాగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి సదానందం, సహాయ సంచాలకులు విజయ భాస్కర్ రెడ్డి, పశు వైద్యాధికారి పరమేష్, సిబ్బంది వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఇకనైనా మోసపూరిత మాటలొద్దు

## - ప్రజలు నమ్మే స్థితిలో లేరు - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఏప్రిల్:29): నిన్న జరిగిన వరంగల్ సభలో పిచ్చి పిచ్చిగా మాట్లాడిన కే సి ఆర్ కభడ్ దార్ సోమవారం నాడు చౌదరి గూడెం లో నీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజు మాట్లాడుతూ పేదప్రజల కు డబుల్ బెడ్రూమ్ లు ఇస్తానన్నారు అవి ఎక్కడ, తెలంగాణ రాష్ట్ర వస్తే దలితున్నే ముఖ్యమంత్రిని చేస్తానని హామీఇచ్చారు హామీ ఇచ్చారు కాని ఇవ్వలేదు. ఇంకెన్నో హమిలిచావ్ ఏవి లేవ్ అని మొన్న ఎలక్షన్లలో నికు తగిన మూల్యం చెల్లించాల్సి వచ్చింది అని ఆయన అన్నారు. తెలంగాణ ఇస్తే మాపార్టిని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని సోనియాగాంధీ కాళ్ళు పట్టుకొని నా మాట ప్రకారం నివు ఉన్నవా అని ఆయన ఎద్దేవా చేశారు. మి 10. ఏళ్ల పాలనలో రాష్ట్రములో ఏ ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా, ఒక ఉద్యగమైన ఇచ్చారా అని ఆయన అన్నారు. మిరు మి కల్వకుంట్ల కుటుంబానికే ఉద్యగలిచారు అని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. ఆ ప్రాజెక్టుకు 7. లక్ష ల రూపాయలు ఖర్చు అయిందని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశావు. ప్రాజెక్ట్ కూలిపోయింది అని ఆయన అన్నారు. మిపాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి అన్నారు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. నిన్న జరిగిన వరంగల్ సభలో మహిళలను చులకనా మాట్లాడినా కే సి ఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పై మహిళలను చులకనా మాట్లాడినా నివు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిపాలనాలో కోకపెట్ లో నీ ప్రభుత్వ భూమిని అమ్ముకొలేదా అని రాజు తెలిపారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పేదలకు ఉచితంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్ బిల్. రైతన్నలకు రుణ మాఫీ. బరోసా. రైతులకు గిట్టుబాటు ధర తో పాటు సబ్సిడీపై పవర్ స్ప్రే లు ఇస్తున్నామని ఆయన తెలిపారు. సి ఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కి నదని ఆయన అన్నారు. సన్న వడ్ల కు గిట్టు బాటు ధర తో పాటు ప్రతి కింటాలుకు 500. రూపాయలు బోనస్ గా ఇస్తున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్రతి హామీని తుచా తప్ప కుండా హమాలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. మాజీ మండల వైస్ చైర్మన్ చేంద్రబాబు గౌడ్. మైనారిటీ నాయకు లు హజ్జూ. మసూద్. నవీన్ గౌడ్. అమృతం దామోదర్. రాఘవేందర్ గౌడ్. రాజు. రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెప్పులు చీపుర్లతో బుద్ధి చెపుతాం

## – కేసిఆర్‌పై మహిళా కాంగ్రెస్ నాయకుల ఫైర్ – కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం






ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): ఎల్కతుర్తి సభలో మాజీ సీఎం కేసిఆర్ మహిళలను కించపరిచేలా మాట్లాడార ని, వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పకపోతే చెప్పులు, చీపుర్లతో బుద్దిచెపుతామని కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ళు హెచ్చరించారు. సోమవారం పట్టణ ముఖ్య కూడలిలో చెప్పులతో కొడుతూ కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు నాగమణి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే కేసిఆర్ దానిని రాజకీయంగా మాట్లాడుతూ బస్సుల్లో మహిళలు జుట్లు పట్టుకుని కొట్టుకుంటున్నారని మాట్లాడటాన్ని తప్పుపట్టారు. కేసిఆర్ కూతురిలా మహిళలు లిక్కర్ స్కామ్ చేయలేదన్నారు. నిరుపేద మహిళలు ఆధార్ కార్డు సహాయంతో రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణిస్తుంటే కేసిఆర్ కళ్లు మండుతున్నాయన్నారు. ఎంతో మంది మహిళా కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం ఆర్థిక తోడ్పాడు కలిపిస్తుంటే చూస్తూ ఓర్చుకోలేక పోతున్నారని అన్నారు. తెలంగాణ సిఎం మహిళల పట్ల దేవుడైతే కేసిఆర్ రాక్షసుడిలా కనిపిస్తున్నాడని అన్నారు. మహిళలను కించపరుస్తూ మాట్లాడటం కేసిఆర్‌కు ఏమాత్రం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మహిళా అధ్యక్షురాలు వజ్రమ్మ, కేశంపేట మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, నందిగామ అధ్యక్షురాలు బాలమణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, మాజీ కౌన్సిలర్ మహమూదాబేగం, నాయకురాలు స్రవంతి, శంకరమ్మ, పర్విన్, శోబ, ఫాతిమా పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## మాదక ద్రవ్యాల పట్ల యువతకు అవగాహన : ఇన్స్పెక్టర్ సుధాకర్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు సోమవారం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి సాదత్ నగర్ లోని విద్యార్థులకు, స్థానిక ప్రజలకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్, ఇంజక్షన్ల పట్ల యువత విద్యార్థులు, అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు, యువత ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలను వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే వెంటనే దానిని నివేదించాలని, సహాయం కోసం లేదా అనుమానాస్పద కార్యకలాపాలను నివేధించడానికి బాలాపూర్ పోలీస్ స్టేషన్ సంప్రదించాలని, లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్వహించడానికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్
- కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వ్యవసాయ సహకార సంఘం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28): వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులతో కలిసి సహకారం సంఘం ఆవరణలో ప్రారంభించారు. వరిధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి రూ.2320/, సాధారణ రకానికి రూ.2300/ రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.సన్నరకాలకు ప్రతి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తారని చైర్మన్ తెలిపారు. మండల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని అధిక ధరను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, సంఘం డైరెక్టర్లు నర్ల నర్సింహ సాధ పాండురంగారెడ్డి, వ్యవసాయ అధికారి లావణ్య,ఏఈవో రాజు, మానిటరింగ్ అధికారి యు.రమేష్, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి,రైతులు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ళకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు

★మాజీ సర్పంచ్ గౌరిగె కళమ్మరాజు ★అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి చెందాయిని మాజీ సర్పంచ్ గౌరిగె కళమ్మరాజు అన్నారు. సోమవారం కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామ పంచాయతీ పంజగూడ అంగన్వ్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలలోను గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కరుణశ్రీ సురేష్, అంగన్‌వాడీ టీచర్లు పుష్పలత, వనజ, లక్ష్మి,జ్యోతి, గర్భిణీ స్త్రీలు, తల్లులు, కిశోర బాలలు పాల్గొన్నారు.

## గోపులారం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



శంకరపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) పశువులకు రైతులు, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని మహారాజ్పేట్ పశు వైద్యాధికారిని డాక్టర్ శ్రావణి అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి మండలంలోని గోపులారం గ్రామంలో 120 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల రోజులపాటు పశువులకు గాలికుంటు వ్యాధిని నిరోధక టీకాలు ఇవ్వడం జరుగు తుందని, రైతులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో ఇళ్లకు పర్మిషన్లు ఇవ్వాలి

## మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా వినతిపత్రం సమర్పణ
## పేదలకు న్యాయం చేయాలని, రెవెన్యూ ఆదాయం పెంచాలని కోరిన నేతలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్,28):** జిల్లాలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ గ్రామ కంఠంలో నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన పర్మిషన్లు మంజూరు చేయాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి రంగుల శంకర్ నేత ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో హరిప్రియకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "దాదాపు 30 ఏళ్లుగా 318 ఎకరాలలో స్థిరపడిన స్థానికులకు ఇళ్ల పర్మిషన్లు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వానికి రెవెన్యూ నష్టం జరుగుతోంది. అలాగే పేదవారు ఇంటి నిర్మాణానికి దళారులకు లక్షల రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల ధనవంతులు లాభపడుతున్నారు కానీ పేదలకు న్యాయం జరగడం లేదు" అన్నారు. ఇప్పటివరకు మున్సిపల్ కార్పొరేషన్, మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం, ప్రజావాణిలో మూడు మూడు సార్లు వినతులు ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పాలనలో సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ప్రజాదర్బార్లు, ప్రజావాణిలు కేవలం పేపర్లకే పరిమితం అవుతున్నాయన్నారు. ఇల్లు నిర్మించుకునే వారి పేర్లపై హౌస్ టాక్స్ తీసుకొని, ఇంటి, ప్లాట్ రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం సదుపాయం కల్పించాలి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావడం సాధ్యమవుతుందని, పేదవారు ధైర్యంగా ఇళ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ముత్యం, జవహర్‌నగర్ మాజీ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ కోస్గి శివకేశవ్, ఓబీసీ మోర్చా కార్యదర్శి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం వికారాబాద్ అధ్యక్షులుగా చేవెళ్ల చంద్రశేఖర్,



**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28 ) :** వికారాబాద్ పట్టణంలోని వైష్ణవి హైస్కూల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ( ట్రస్మా ) సాధారణ సమావేశం నిర్వహించారు. గత కార్యవర్గం పదవీ కాలం ముగియడంతో నూతనంగా ఎన్నికల్లో అధ్యక్షులుగా చేవెళ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ ,కోశాధికారిగా సుధీర్, ఉపాధ్యక్షులుగా మద్దూర్ పాషా, సంయుక్త కార్యదర్శిగా యాదయ్య, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం నాగయ్య, జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జిల్లా కోశాధికారి వి ప్రకాష్, జిల్లాముఖ్య సలహాదారు వేణుగోపాలరావు, వికారాబాద్ నియోజకవర్గ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ.... ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కారానికి 24 గంటలు పని చేస్తానని తెలిపారు. అదే విధంగా పాఠశాలలో ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే సంఘం దృష్టికి తీసుకురావాలని అందరం సమిష్టిగా పోరాడి సాధించుకోవాలని ఆయన అన్నారు. ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు సహాయ శక్తు లా కృషిచేసి ప్రైవేట్ పాఠశాలలు సమస్యను తీర్చడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

## ముదిరాజ్ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):** ముదిరాజ్ సంఘం కొడంగల్ నియోజకవర్గ జాయింట్ యాక్షన్ కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య తెలిపారు. కన్వీనర్ గా బి.వెంకటయ్య, సభ్యులుగా శ్రీనివాస్ ఆనంద్, తోక ఆశప్ప, హనుమంతు, వి. గోపాల్, నారాయణ, నెల్లి రాములు, తిరుపతయ్య, జయకృష్ణ, తుడుం శ్రీనివాస్, అంజలయ్య, వెంకటయ్య, కావలి సాయిలు, శివకుమార్, తిరుపతి, కృష్ణయ్య, పద్మ, తలారి శేఖర్, కుంద్రు నర్సిములు ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీ బీరప్ప కామరతి కళ్యాణం....

**మోమిన్ పేట్,మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 28):**



అంగరంగ వైభ వంగా శ్రీ బీరప్ప కామరతి కళ్యాణం. టేకులపల్లి గ్రామం శివనామస్మరణతో మార్మోగింది. సోమవారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి భాజా బజంత్రీల గొల్ల కురుమ డోలు వాయిద్యం మధ్య శివనామస్మరణతో ముత్యాల తలంబ్రాలతో శ్రీ బీరప్ప స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేయకండి.....

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



వరిధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):** రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వారు తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్, మన్సాన్పల్లి గ్రామాల్లో సోమవారం ఆయన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. తేమశాతం ఎంత ఉండాలి. ఒక్కో దాన్యం బస్తాకు ఎంతతూకం తీస్తారని అడిగి తెలుసుకున్నారు. తూకంలో రైతుల నుండి అధికంగా దాన్యం తీసుకోవద్దని చెప్పారు. రైతులకు తాగునీటితో పాటు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికార లకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్చర్మన్ నారాయణరెడ్డి, గాజీపూర్ నారాయణరెడ్డి, నరేందర్, ఉప్పరి మల్లేశం, శోభారాణి, డీసీఎమ్మెస్ మేనేజర్లు సలాం, సుదర్శన్రెడ్డి, కోహిర్ రవిశంకర్, రాధాకృష్ణారెడ్డి, మైపున్, ఓవైసి, లాల్రెడ్డి, హర్షవర్ధన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి పై అవగాహన సదస్సు కార్యక్రమం

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):** చౌడాపూర్ మండల కేంద్రంలో మండల తహసిల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో మంగళవారం రోజు భూభారతి పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అట్టి కార్యక్రమానికి అవగాహన కల్పించడానికి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్,అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్,ఆర్ డి ఓ వాసు చంద్ర భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తహసిల్దార్ ప్రభులు ప్రెస్ మీట్ ద్వారా తెలియజేయడం జరిగింది.

## అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన సిఐటియు నేతలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ ,28):**



అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

మేడ్చల్, షామీర్పేట, మూడుచింతపల్లి మండలాల్లో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, గత ఐదు నెలలుగా జీతాలు తీసుకోకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయం మీద ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నేతలు, సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. "ఐదు నెలలుగా జీతం లేకుండా కష్టపడడం చాలా కష్టం. విద్యార్థుల ఫీజులు, ఇంటి ఖర్చులు, ఆసుపత్రి ఖర్చులు, నిత్యావసరాలు తీరలేదు," అని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ తెలిపారు. "ముఖ్యమంత్రి, మంత్రులు ఐదు నెలలు జీతం తీసుకోకుండా పనిచేయగలరా?" అంటూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా అని ఆయన ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్మికుల హక్కులను న్యాయం చేయాలని, తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలన్నా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ, సిఐటియు నాయకులు సుధాకర్, ఆరోగ్యం, ప్రశాంత్, శ్రీనివాస్, కృష్ణ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ ముందు జీతాల కొరకు నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

## పనసపండ్ల వ్యానులో

# గంజాయి సరఫరా



- 410 కిలోల గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు
- 410 కిలోల గంజాయి విలువ కోటి రూపాయలు
- ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఎక్సైజ్ శాఖ పోలీసులు
- నిందితుల వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, మహీంద్రా వ్యాన్ స్వాధీనం
- కేసును చేదించిన అధికారులను అభినందించిన వి.బి కమలహాసన్ రెడ్డి
- గంజాయి మూలాలను అరికట్టడమే లక్ష్యం: ఎం.నవనీత రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్, మేడ్చల్ ఎక్సైజ్ శాఖ

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) :**

చెక్‌పోస్టులు, పోలీసుల నిఘా, తనిఖీలు ఎన్ని ఉన్నా సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి గంజాయి రవాణా సాగుతోంది. ఆధునిక పోకడలతో యువత గంజాయి మత్తుకు బానిసలవుతున్నారు. దీంతో యువతే లక్ష్యంగా గంజాయి రవాణా ముఠాలు సరుకును ఇతర రాష్ట్రాల నుంచి వివిధ రకాల పద్ధతుల్లో రాష్ట్ర సరిహద్దులను దాటించేస్తున్నారు. ప్రధానంగా పోలీసుల నిఘా ఉన్నా వారి కళ్లుగప్పి గంజాయిని తరలిస్తున్నారు. ఇందుకోసం సినిమాలో చూస్తున్న తరహాలో వారు వినియోగించే వాహనాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అంతేకాకుండా రవాణా కోసం వ్యాపారులు ప్రత్యేక శిక్షణ పొందినవారి సహకారం తీసుకుంటున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ ఎక్సైజ్ శాఖ పోలీసులు ఎప్పటికప్పుడు వారి వ్యూహాలను పసిగడుతూ సరుకును స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు.

**సినిమాలో మాదిరిగా...:**

గంజాయి తరలింపు కోసం వ్యాపారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పోలీసుల కంటపడకుండా జాగ్రత్త పడుతూనే ఒక వేళ చెకపోస్టుల తనిఖీల్లోనూ దొరకకుండా వాహనాలను తీర్చిదిద్దుకుంటున్నారు. గంజాయిని తరలించే వాహనాలలో తమదైన శైలిలో తమకు అనుకూలంగా... పోలీసులు గమనించకుండా కింద గంజాయి పరిచి పైనుంచి పనసపండ్లు వేసి ఏమీ తెలియని అమాయకుల లాగా గంజాయి వ్యాపారం సాగిస్తున్నారు. అయితే ఇటువంటి వాటిని పసిగట్టిన పోలీసులు ఆయా వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టి గంజాయి రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదాయమే లక్ష్యంగా అక్రమార్కులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు.



**సిగరెట్‌తో మొదలై గంజాయి మత్తులోకి యువత :**

ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదివే విద్యార్థులతో పాటు ఇంటర్, పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు మత్తుకు బానిసవుతున్నట్లు పలువురు ప్రజలు చెబుతున్నారు. మొదటగా సిగరెట్‌తో ప్రారంభమయ్యే వ్యసనం గంజాయి మత్తు వరకు చేరుకుంటుదని పేర్కొంటున్నారు. పగటి వేళలో గంజాయి విక్రయాలు కొనసాగుతుండగా, రాత్రి సమయాల్లో ప్యాకెట్ల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. గ్రామ శివారులలో, పట్టణాల్లో అయితే గుట్టలు, కళాశాలల ప్రహరీ గోడలు అడ్డుగా జరుగుతున్న గంజాయి విక్రయాలతో మత్తులో యువత చిత్తవుతున్నారు. గంజాయి సేవించిన పిల్లల మానసిక, శారీరకంగా ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు అంచనా వేయకపోవటం ఫలితంగా యువత వ్యసనాల నుంచి బయటపడటం లేదు. ఇటీవల ఈ సంస్కృతి ఎక్కువైందని, ఇందులో అన్ని వర్గాల వారూ ఉన్నారని, పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించి, గుడుంబా తరహాలో గంజాయి విక్రయాలకు అడ్డుకట్ట వేస్తే యువత భవిత బాగుంటుదని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**410 కిలోల గంజాయిని పట్టుకుని ఎక్సైజ్ పోలీసులు :**

భారీ ఎత్తున గంజాయి తరలిస్తున్నారని సమాచారం మేరకు గత 20 రోజుల నుంచి నిఘా పెట్టి ఆదివారం నిందితులు గణేష్ రామస్వామి(27), విజయశంకర్ కులకర్ణి(53)లు ఎంహెచ్24ఏయు6699 అనే నంబర్ గల వ్యానులో గంజాయిని తరలిస్తున్నారని పకడ్బందీ సమాచారం మేరకు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో మాటు వేసిన ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్, మేడ్చల్ ఎక్సైజ్ అధికారులు గంజాయి అక్రమ రవాణా చేసే ముఠా కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఔటర్ రింగ్ రోడ్డుపై మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ కలిగిన మహేంద్ర మినీ వ్యాన్ ను ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మేడ్చల్ ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే వ్యాను ఆపి తనిఖీ చేయగా పనసపళ్ల లోడుతో వెళ్తున్న ఆ వాహనంలోని వ్యక్తులను విచారించగా తాము పళ్ల వ్యాపారం చేస్తామని, శ్రీకాకుళం జిల్లా పలాస నుండి పనస పళ్ళను మార్కెట్ కు తరలిస్తున్నామని తెలిపారు. దీంతో వారి కదలికలు అనుమానంగా ఉండడంతో అదుపులోకి తీసుకొని విచారించగా వారు శ్రీకాకుళం జిల్లా పలాసకు చేరుకుని అక్కడికి సమీపంలో ఉన్న ఒడిశా నుంచి గంజాయి వ్యాపారం చేసే వారి వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి, దారిలో అధికారుల తనిఖీలలో పట్టుబడకుండా ఉండడానికి పలాసలో పనస పళ్ళను కొనుగోలు చేసి తమ వ్యానులో గంజాయిపైన పనస పళ్ళను నింపి తరలిస్తున్నామని తెలిపారు. వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు నిందితుల వద్ద నుంచి కోటి రూపాయల విలువ చేసే 410 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న మూడు సెల్ ఫోన్లు, గంజాయి రవాణా చేయడానికి వినియోగించిన రూ.8 లక్షల విలువైన మహీంద్రా వ్యాన్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

**కేసును చేదించిన అధికారులను అభినందించిన వి.బి కమలహాసన్ రెడ్డి :**

ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు గత 20 రోజులుగా కష్టపడి 410 కిలోల గంజాయిని తరలిస్తున్న నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కె. వెంకటేశ్వర్లు (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), సిహెచ్. నాగరాజు (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), ఎస్. జ్యోతి (సబ్ ఇన్స్పెక్టర్), జి. వెంకట్ రెడ్డి (సబ్ ఇన్స్పెక్టర్), కానిస్టేబుళ్లు %వీణ%. మౌలఅలీ, వేణు కుమార్, ఆర్.లోకేష్, పి.చరణ్, కె.శశి కిరణ్, పి. వినోద్, శివ, రమేష్ లను వి.బి కమలహాసన్ రెడ్డి అభినందించారు.

***గంజాయి మూలాలను అరికట్టడమే లక్ష్యం: ఎం.నవనీత రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్, మేడ్చల్ ఎక్సైజ్ శాఖ***

గంజాయి రవాణా, వినియోగంపై పటిష్ఠ నిఘా ఉంచాం. గతంతో పోలిస్తే గంజాయి రవాణా కాస్త తగ్గినా పూర్తిస్థాయిలో వాటి మూలలను నిర్మూలించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. యువత, విద్యార్థులు వ్యసనాలైన గంజాయి, నార్కొటిక్ పదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి నిర్మూలనలో భాగంగా విద్యాసంస్థల్లో, కమ్యూనిటీ ఏరియాల్లో యాంటీ నార్కొటిక్, యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో నిఘా మరింత పటిష్టం చేశాం. ఇప్పటికైనా మత్తు పదార్థాలను వీడాలని ఆమె కోరారు. మత్తు పదార్థాలను సేవించిన, విక్రయించిన వెంటనే 8712658740, 9182819684, 7093755115 అనే నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు.

# రైతులు మోసపోకుండా వుండేందుకే భూ భారతి

## శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):**

రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుందని, భూ భారతితో మీ భూములకు వంద శాతం భద్రత ఉంటుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం ధారూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిదని కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు,రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు,సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల,రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు,పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ధి పొందుతారని ఆ దిశగా పని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని,మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన పంటలు వేసే రైతులకు స్పీకర్ స్ప్రింకులర్లు అందజేశారు. అదేవిధంగా కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.అనంతరం జాతీయ ఉపాధి హామీ కింద 25 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, గ్రామపంచాయతీ నిధులు 6 లక్షలతో చేపట్టిన లక్షలతో సీసీ రోడ్డును స్పీకర్ ప్రారంభించారు. భూభారతి అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి తదితరులు పాల్గొన్నారు.



### భూసమస్యల శాశ్వత పరిష్కారానికి

# భూభారతి దోహదపడుతుంది.....

### - శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):** దీర్ఘకాలిక భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ఆర్ఆర్ చట్టం తీసుకువచ్చిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. పెద్దేముల్ మండలకేంద్రంలోని రైతువేదికలో భూభారతి కొత్తచట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తొలగించి జవాబుదారి తనాన్ని పెంచేందుకు భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదీవేల సేవలు, రిజిస్ట్రేషన్లు, ముటేషన్, నిషేదిత భూములు, ఆర్ఆర్ మార్పులు చేర్పులతో పాటు సాదాబైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తచట్టాన్ని రూపొందించిందని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే ప్రజల దగ్గరికి వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. భూసమస్యలు పరిష్కరించినట్లయితే రైతుభీమా, రైతుభరోసా వంటి ప్రభుత్వ పథకాల ద్వారా రైతులు లబ్ధిపొందుతారని సూచించారు. సమస్యలను తెలుసుకునేందుకు తహశీల్దారు . కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా నెరవేరుస్తుందని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రభుత్వ చిప్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తహశీల్దారు వెంకటేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కందనెల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ....**

పెద్దేముల్ మండలం కందనెల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన గ్రామస్థులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ నూతన విగ్రహాన్ని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చిప్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అని కొనియాడారు. భూ ప్రపంచం ఉన్నంత వరకు ఆయన పేరు ఉంటుందని చెప్పారు. అంబేద్కర్ అంటే ఒక కులానికి, మతానికి సబంధించిన వారు కాదని అన్నారు. ఆయన దేశప్రజల ఆస్తి అన్నారు. అట్టడుగు వర్గాల వారు విద్య, ఉద్యోగాల్లో వారి వాటాలు పొందుతున్నారంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కారణంగానే అని చెప్పారు. దేశంలో సుపరిపాలన జరిగి అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలనే సంకల్పంతో రిజర్వేషన్లను కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, ఏఎంసీ చైర్మన్ అంజయ్య, ఉప్పరి రమేష్, శోభారాణి, ముజీవా ఖాన్, విఠల్నాయక్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్, చీపి విప్, ఎమ్మెల్యే

## బీజేపీ మండల స్థాయి కార్యవర్గ విస్తరణ సమావేశం...



**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):** స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జి వేముల పెంటయ్య గుప్తా కార్యకర్తలకు సూచించారు. దోమ మండలం అయినా పూర్ గ్రామంలో బీజేపీ అధ్యక్షులు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యవర్గ విస్తరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలో వివిధ బాధ్యతలను గురించి తెలియజేశారు. వివిధ బాధ్యతలకు సంభందించిన అప్లికేషన్ లను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి మేకల యాదయ్య , సీత్వ బాలరాజ్,జిల్లా కార్యవర్గ సభ్యులు అయినాపూర్ మాజీ ఉపసర్పంచ్ పాలేపల్లి బుగ్గయ్య, బీజేపీ కార్యకర్తలు ప్యాట అశోక్ కుమార్,జంగం వెంకట్ రాములు ,దోమ నర్సింలు, నల్ల వెంకటేష్,బోయిని బాబు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత....

### కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అభివృద్ధి



**దోమ, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 28):** దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన గుడ్ల నర్సిములు కూతురు గుడ్ల శిరీష అనారోగ్యంతో కొంతకాలం బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం గుడ్ల నర్సిములు కి ఆశన్నాగౌడ్ కోరిక మేరకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సాయనిధి చెక్కు మంజూరు చేయించడం జరిగింది. 60,000 వేల రూపాయలు చెక్కును సమాజ సేవకుడు బాధితురాలు ఇంటి దగ్గరకు వెళ్లి సమాజ సేవకుడు అయినాపూర్ ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆశన్న గౌడ్, గుడ్ల నర్సిములు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందించారు. గుడ్ల నర్సిములు కుటింబికులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆపదలో వున్నప్పుడు మా కుటుంబాన్ని ఆదుకున్ని హాస్పిటల్ లో వైద్యం చేసి కర్చు చేసిన డబ్బు తిరిగి అందడం తో ఎంతో సంతోషం అని జీవితంలోసమాజ సేవకులు ఆశన్నాగౌడ్ ని మరచి పోలేమని అన్నారు. సమాజ సేవకులు ఈడిగి ఆశన్న మాట్లాడుతూ ఐనాపూర్ గ్రామము లో ఎవరైనా అనారోగ్యం తో హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటే మీరు ఖర్చు చేసిన బిల్లులురాకపోతే నాకు అందిస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరి చేయిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, పి. వెంకటయ్య, ఎన్ అంజిలయ్య, గుడ్ల రాములు, రవి కుమార్ గౌడ్, బుసాని కృష్ణ, నల్ల నర్సిములు, ఎర్ర రాములు, గుడ్ల వెంకటయ్య, బొర్ర అంజిలయ్య, పొట్ట అంజిలయ్య , కుమ్మరి దస్తయ్య, పొట్ట రాములు, బోయిని నర్సిములు, పొట్ట నర్సిములు , గుడ్ల నర్సిములు, బుసని వెంకటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడుభూభారతి పైఅవగాహన సదస్సు .....

### దోమ మండల తహశీల్దార్ పురుషోత్తం

**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):** తెలంగాణ ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై దోమ మండల పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని దోమ మండల తహశీల్దార్ పురుషోత్తం సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాదట్లాడుతూనేడు మండలకేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్నం 12గంటల30 నిమిషాలకు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



పాల్గొని భూభారతి పోర్టల్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. భూభారతి పోర్టల్ వివాదాల పరిష్కారం చేయడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. దోమ మండల వివిధ గ్రామాల రైతులు, రైతు సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు,రైతులను ప్రజలను ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని దోమ మండల తహశీల్దార్ పురుషోత్తం కోరారు.

## లింగంపల్లిలో నూతన సబ్ బ్రాంచ్ పోస్టాఫీస్ ప్రారంభోత్సవం

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):** చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో పోస్టాఫీస్ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందించే ఉద్దేశంతో ముజాహిద్ పూర్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని 6 గ్రామాలను కలుపుతూ నూతన సబ్ బ్రాంచ్ పోస్టాఫీస్ ను తాండూర్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ రాకేష్ రెడ్డి సోమవారం రోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న ప్రజా అవసరాలకు అనుగుణంగా పోస్టాఫీస్లు ఆర్థిక,బీమా,ఆధార్,ఐపిపిబి వంటి ఎన్నో సేవలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోస్టాఫీసులు అందిస్తున్నాయని ఈ పోస్టాఫీస్ సేవలను ప్రజలు మరింత వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాధా,సబ్ పోస్టుమాస్టర్ సాయి,ఇతర పోస్టల్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## నేడు మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యటన

### మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)**



నేడు కుల్కచర్ల మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యటించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగే అవగాహన కార్యక్రమానికి వారు విచ్చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ నాయకుడు మంగ్లీ రాములును పరామర్శించిన సీఎం సోదరుడు కృష్ణారెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) ఆమనగల్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మంగ్లీ రాములు మాతృమూర్తి జంగమ్మ ఇటీవల మృతి చెందినది. విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి ఆమనగల్లు పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ నాయకులు మంగ్లీ రాములు ను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా రాములు తల్లి మృతికి గల కారణాలను తెలుసుకున్న ఆయన ఆ సమయంలో తాను అందుబాటులో లేనందున పరామర్శించేందుకు రాలేకపోయానని చెప్పారు. రాములు కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని మనోధైర్యాన్ని చెప్పిన ఆయన భరోసా కల్పించారు. కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ, ఆమనగల్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వసుపుల మానయ్య, నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాలే మల్లయ్య, ఆనంద్, కుమార్, రాజ్యా, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సభ విజయవంత మైనందుకు ధన్యవాదాలు

**- ఉమ్మడి మండల మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్: 29): చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిన్న జరిగిన వరంగల్ సభ ను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏ సమావేశమైన సక్సెస్ కావాలన్న కార్యకర్తల శ్రమతోనే, నిన్న ఎండను సైతం లెక్క చేయకుండా వరంగల్ సభ ను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి, పేరుపేరునా కృతజ్ఞతలు వెంకటేశ్ తెలిపారు.

# మే 20న దేశ వ్యాప్త సమ్మె...



సోమవారం మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి మే 20 జరిగే సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. అలాగే కార్మికులతో కలిసి సమ్మె వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడి దారుల కార్పొరేట్ మతోన్మాదుల దోపిడి దాడుల అంచివేతలు వివేక్షకులకు వ్యతిరేఖంగా పోరాడుతూ వర్గ ఐక్యత సాధించి వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమ, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28): మే1న జరిగే 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను ఒక పండుగల జరుపుకోవాలని గండిపేట మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్‌కుమార్ అన్నారు.



## లబ్దిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): గత కొన్ని సంవ త్సరాలుగా సొంతిఇంటి కల నెరవేర్చేకోవడానికి ఎదురు చూస్తున్న పేదలకు ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మండల పర్యటనలో భాగంగా వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా కందుకూరు మండల కేంద్రంలో 788 సర్వేనంబర్ 183 మందికి 60 గజాల చొప్పున, 107 సర్వేనంబర్‌లో 330 మందికి 75 గజాల చొప్పున సర్టిఫికెట్లు ఇచ్చి స్థలాలు చూపించలేదని పేదలకు ఇళ్లు లేక అనుక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం లబ్దిదారులు ర్యాలీగా వెళ్ళి ఇంటి పాత ఇంటి స్థలాలలో చెత్త, చెట్లు శుభ్రం చేసుకున్నారు. కార్యక్రమంలో గౌర శ్రీశైలం,చెన్నయ్య రాయికంటి శేఖర్, దాసు, యాదమ్మ, సుక్కుబాయి, రామలక్ష్మీ, జంగమ్మ, శంకరమ్మ, బాలమణి, అలువేలు తదితరులు పాల్గొన్నారు.

# చింతల్‌కుంటలో బిఆర్‌ఎస్ జండా ఆవిష్కరణ

**★12వ డివిజన్ బి ఆర్ ఎస్ ఇన్చార్జి రామావత్ మోహన్ నాయక్**

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 28): మీర్ పేట్ చింతల్ కుంటలోని 12వ డివిజన్ ఇన్చార్జి రమావత్ మోహన్ నాయక్ నేతృత్వంలో భారత రాష్ట్ర సమితి జెండా ను ఆవిష్కరించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ చింతల్ కుంట భారత రాష్ట్ర సమితి ఇన్చార్జి రమావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాలనుసారంగా నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవం పురస్కరించుకొని విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా బి ఆర్ ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డి. భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జటావత్ శ్రీను నాయక్, పార్టీ సెక్రెటరీ పి. రాజ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బి.రాజేష్, నాయకులు డి. సాలయ్య, కే శశిధర్, ఆర్. గోపాల్ నాయక్, పాండు, ఆర్. ప్రకాష్, శర్మ, గోవర్ధన్, పవన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి మందలించాడని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 28) : ఇంటర్ మొదటి సంవత్సరంలో ఫెయిల్‌కావడంతో తండ్రి మందలించాడని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన ఆలుగొండ యాదగిరి (గిరి), లక్ష్మమ్మ దంపతులకు ఆలుగొండ నందు, శివ ఇద్దరు కుమారులు. ఆలుగొండ శివ షాద్‌నగర్ పట్టణంలోని మణికంఠ వొకేషనల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఈటి) ఎలక్ట్రీషియన్ టెక్నాలజీ కోర్సు చదువుతున్నాడు. కాగా ఇటీవల విడుదలైన ఇంటర్ వొకేషనల్ ఫలితాల్లో శివ నాలుగు సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆలుగొండ శివ (18) ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# మహతి 5 వ వార్షికోత్సవం

రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : మహతీ సాహితీ కవి సంగమం 5వ వార్షికోత్సవం వేడుకలు రవీంద్రభారతిలో జరిగింది. ఉగాదిని పురస్కరించుకుని కవిసమ్మేళనం నిర్వహించారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాధ నాల వెంకటస్వామి నాయుడు,పొట్లూరి హరికృష్ణ,డా.వైరాగ్యం ప్రభాకర్,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.అడిగొప్పుల సదయ్య, పి.వేణుగోపాలరావు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కాంగ్రెస్ కృషి-అద్దంకి దయాకర్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఎన్‌యూఆర్‌ఎంఎస్ , ఎంఎంఎస్ ఎంప్లాయిస్ గ్రూప్-సి,మెయిల్‌గార్డ్,ఎంటీఎస్ యూనియన్ వార్షిక రెండు రోజుల సమావేశం సుందరయ్యవిజ్ఞానకేంద్రం ,బాగ్‌లింగంపల్లిలో ప్రారంభమైంది. డి.క్రిష్ణ,పి. విద్యాసాగర్‌రెడ్డి,ఎస్‌ఆర్‌ఆనంద్‌రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్‌నేత అద్దంకి దయాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ సంస్థలు బలోపేతంగా ఉండాలనేదే కాంగ్రెస్‌ధ్యేయమన్నారు. ఉద్యోగసంఘాలు వర్ధిల్లాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, నాగన్న ,మురళి,పాండు పాల్గొన్నారు.

## పనిప్రదేశంలో భద్రత పై అవగాహన, కళారూపాల ప్రదర్శన!

రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : పనిప్రదేశంలో భద్రత,ఆరోగ్యం,పర్యావరణ సంరక్షణ ఉండాలని కోరుతూ రవీంద్రభారతిలో సదస్సు జరిగింది. ఈ వేడుకలో పలు ప్రభుత్వ,ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు, అధికారులు పాల్గొన్నారు. పనిప్రదేశంలో భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్మికుల నుండి పలువురు కళాకారులు పలు స్కిట్స్ ప్రదర్శించి అబ్బురపరిచారు.సమ్మోహనపరచడమే గాక పనిప్రదేశంలో భద్రత ప్రాధాన్యపై కళారూపాలు సందేశాత్మకంగా ఉన్నాయి.బాహుబలి స్కిట్, తన కూతురు పుట్టిన రోజు హెల్మెట్ పెట్టుకుని వాహనం నడపకపోవడం వల్ల జరిగినప్రమాదాలపై స్కిట్ వేసారు కార్మికులు.రవాణా,రోడ్లు ,భవనాల శాఖ- కార్మిక ,ఉపాధి,శిక్షణ,ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్(ఎఫ్ ఏ సీ)ప్రభుత్వ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ హాజరయ్యారు.నేషనల్‌సేఫ్టీకౌన్సిల్(తెలంగాణ చాప్టర్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్(తెలంగాణ) ఈ సదస్సు నిర్వహించింది. సేఫ్టీ పరికరాలను ,ఆధునిక పరికరాలను అధికారులు పరిశీలించారు.

# అభివృద్ధి,సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**యాలాల మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 28)**

అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షతో తెలంగాణ రాష్ట్ర లక్ష్యంగా ఏర్పాటు చేయడానికి ఈ టీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల క్రితం కేసీఆర్ నాయకత్వంలో యావత్ తెలంగాణ ఉద్యమించి కేంద్రం మెడలు వంచి తెలంగాణ తెచ్చుకున్న విషయం మనందరికీ తెలిసిందే అయితే అనేక సార్లు తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుగా లేపేందుకు ఎన్నో త్యాగాలు చేసిన పార్టీగా అనేక పదవులకు రాజీనామాలు పదవులను తృణప్రాయంగా వదిలి ప్రతిసారి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు పదవుల త్యాగం చేసి ప్రజల్లోకి వెళ్లి మరి ఉద్యమాన్ని నడిపిన టిఆర్ఎస్ పార్టీ త్యాగాల పునాదుల మీద ఎంతోమంది అమరులైన విద్యార్థుల త్యాగాల నుంచి పుట్టింది ఈ పార్టీ ఇలాంటి గొప్ప పార్టీ 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రజా సంక్షేమమే తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ప్రజల మనలను పొందిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు,కొద్ది రోజుల నుండి మాజీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టీవీ డిబేట్ లో ఇంటర్వ్యూలో చెప్పిన విధంగా ఈ పార్టీని 2014లో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తామనుకున్న మాట వాస్తవమే గాని తెలంగాణ సమాజం తెలంగాణ కొరకు ఒక పార్టీ ఉండాలి తెలంగాణ గురించి ఆలోచించే పార్టీ ఉండాలి అని చెప్పి అడిగినప్పుడు కేసీఆర్ ఒంటరిగానే 2014లోనే అనేక విజయాలు సాధించిన విషయం కూడా మనందరికీ తెలుసు అయితే 2023 కి వచ్చేసరికి కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది అలాంటి సమయంలో కూడా బిఆర్ఎస్ పార్టీకి 39 సీట్లు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ దక్కుతుందని అన్నారు, తెలంగాణ ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పార్టీని హోదను కూడా సమర్థవంతంగా నెరవేరుస్తూ గత 16 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విషయంలోనే ప్రజా సమస్యల విషయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హైడ్రా,లగచర్ల,హైదరాబాద్ యూనివర్సిటీలో ఘటన లాంటి విషయంలో భూసేకరణతో విషయంలో ప్రజలకు అండగా ఉండి మరొకసారి తెలంగాణ పార్టీ అంటే తెలంగాణ ప్రజల పార్టీ అని చెప్పి నిరూపించుకున్న విషయం ప్రజలందరూ కూడా గమనించాల్సిన అవసరం ఉన్నది ఇది మన ఇంటి పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత ఒక పండుగ వాతావరణంలో లక్షలాది మంది ప్రజలతో ఒక సభ పెట్టుకోవాలంటే ఈ కాంగ్రెస్ నాయకులు గత నెల రోజుల నుంచి ఈ సభ పై ఎన్నో అడ్డంకులు సృష్టించి ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో కూడా ఈ సభ వాయిదా పడ్డది అని చెప్పి జమ్మూ కాశ్మీర్లో జరిగినటువంటి దాడిని అనేక రకాలుగా ఒక ఫేక్ ప్రచారం కూడా చేసి దానికి అనేకమైన క్రియేట్ చేసి ఫేక్ వీడియోలు తక్కువ సమయంలో సంక్షేమంలో అభివృద్ధిలో రాగానే ఈ ప్రభుత్వం విఫలం అయిందని కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ కోరుకుంటున్నారు,మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తే అంత బాగుండు అని చెప్పి కోరుకుంటున్నాను రాజకీయాలకు బుద్ధి చెప్పనికి ప్రజలందరూ కూడా రెడీగా ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తది ప్రజల హక్కు కోసం మీ వేంటనే ఉంటుంది ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఈ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగుబాటు చేయాలని ప్రజలందరికీ కూడా పిలుపునిస్తూ యాలాల మండలంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు,గత పది సంవత్సరాలు ఈ ప్రభుత్వంలో ప్రతిపక్ష హోదా అవకాశం ఇచ్చిన గులాబీ శ్రేణులు అందరికీ మండలం నుంచి పెద్ద ఎత్తున విజయోత్సవ సభకు తరలి వెళ్లిన ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్తకు గులాబీ శ్రేణులకు కూడా పాదాభివందనాలు తెలియజేస్తున్నాను అన్నారు,ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్లు రాఘవపూర్ వెంకటయ్య,పటేల్ రెడ్డి,విక్రాంతు తదితరులు పాల్గొన్నారు,

## పేదల ఆరోగ్యానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28):**

పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ లో నియోజకవర్గంలోని బొంరాస్ పేట్, దౌల్తాబాద్, దుద్యాల, కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, కొడంగల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 179 మంది



లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు రాజేష్ రెడ్డి, వార్ల విజయ్ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ జయకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్.ప్రశాంత్ నర్సింలు గౌడ్, వెంకట్ రావు, రఘు వర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్ రెడ్డి, వెంకటయ్య గౌడ్ సంతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో.. కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్

## నేడు భూభారతి పై అవగాహన సదస్సు

### కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం పై నేడు కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరవుతున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కొత్త చట్టంలోని ప్రయోజనాలను రైతులకు వివరించనున్నారని ఈ కార్యక్రమం ఉదయం 11గంటలకు ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి రైతులు, ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విరాబూసిన బ్రహ్మ కమలం...

**వికారాబాద్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 28):**

### ఆనందంలో కొత్తపల్లి కుటుంబం

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గంగారం ప్రాంతానికి చెందిన కొత్తపల్లి శ్రీధర్, మీనాక్షి కుటుంబం పెరటి లో గల బ్రాహ్మ కమలం పువ్వు సోమవారం రాత్రి విరాబూసింది. సాధారణంగా బ్రహ్మ కమలం పువ్వులు జూన్ మాసం నుంచి ఆగష్టు మాసం మధ్యలో పూస్తాయి. కాని శ్రీధర్, మీనాక్షి ఇంట్లో ఉన్న బ్రహ్మ కమలం చెట్టు కు ఏప్రిల్ మాసంలోనే పుష్పం విరబూయడంతో ఆ కుటుంబం ఆనందంలో మునిగింది. మరి శివునికి ఇష్టమైన సోమవారం శివునికి ఇష్టమైన బ్రహ్మ కమలం వికసించడంతో భక్తి శ్రద్దలతో పుష్పాన్ని తెంపి శివునికి అలంకరించారు.

